# విజయవాడ వార్త

## డ్రోన్ సర్వేలైన్స్ ద్వారా సులభంగా సమస్యల పరిష్కారం : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** డ్రోన్ సర్వేలైన్స్ ద్వారా సులభంగా సమస్యల పరిష్కరించవచ్చని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. మంగళవారం తన పర్యటనలో భాగంగా వేముల శ్యామలాదేవి రోడ్,ఏలూరు రోడ్,గుణదల,ఇన్నర్ రింగ్ రోడ్,33 తూములు,ముస్తాబాద్ రోడ్డు ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కల్గకుండా చూసుకోవాలని,త్రాగునీరు,పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోటు లేకుండా చూసుకోవాలని, ఉత్సవాలకు వచ్చే మేరీ మాత భక్తులకు,విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించే త్రాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ నిత్యం పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షిస్తూ ఉండాలని



ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు 33 తూముల వద్ద పేరుకుపోయిన గుర్రపుడెక్కల వ్యర్థాలను డ్రోన్ ద్వారా పరిశీలించి, వీటిని తీసివేయాల,ఇ తీసిన వ్యర్థ్యాలను వెంటనే తొలగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గుణదల మేరీ మాత ఉత్సవాల్లో చివరి రోజున నగరపాలక సంస్థ వారు చేసే ఏర్పాట్లలో లోపం లేకుండా చూసుకోవాలన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం అధికారులను ఆదేశించారు. ఇన్నర్ రింగ్‌రోడ్‌లో హరితాన్ని పెంచాలన్నారు. అనంతరం అయోధ్యనగర్ అన్న క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి,అక్కడికొచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యపరమైన వాతావరణాన్ని ఇస్తూ, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేస్తూ,త్రాగునీటి,వాడుక నీటి సరఫరా ఎటువంటి అంతరాయం లేకుంఆ చూసుకుంటూ ఉండాలని ఆదేశించారు.

## మేరీ మాత ఉత్సవాల్లో పిల్లలు తప్పిపోకుండా చైల్డ్ మానిటరింగ్ టాగ్ ఏర్పాటు

**విజయవాడ కార్పొరేషన్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** గుణదల మేరీ మాత ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ నేపథ్యంలో చిన్న పిల్లలు తప్పిపోవడం,వారిని వెతుక్కుంటూ వారి కుటుంబ సభ్యులు పడే ఇబ్బందులను తొలగించడానికి గుణదల మేరీ మాత టెంపుల్ పరిసర ప్రాంతాల్లో జిల్లా యంత్రాంగం చేసుకుని అత్యంత పటిష్టంగా బందోబస్థు ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల సమయంలో భక్తులు లక్షల సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణలో,జన సమూహ నియంత్రణలో అని ముఖ్య ప్రదేశాల్లో సిసి కెమేరాల ద్వారా నిఘా,డ్రోన్ పర్యవేక్షణ వంటి ఆధునిక ఏర్పాట్లతో పాటు అన్ని శాఖల



ఐసిడిఎస్,రెవిన్యూ,ఫోరం ఫర్ చైల్డ్ టీం వారు పలు బృందాలుగా ఏర్పడి తిరునాళ్ళకు వచ్చిన చిన్నపిల్లలకు వారి వివరాలను పొందుపర్చి చైల్డ్ ట్రాకింగ్ టాగ్‌లను ఎసిపి దామోదర్,మాచవరం సిఐ డివి రమణ తదితరులు పిల్లలకు టాగ్‌లను వేశారు. గుణదల మేరీ మాత ఉత్సవాలను పురస్కరించుకుని సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు ఈస్ట్ డిసిపి కృష్ణకాంత్‌పటేల్ పర్యవేక్షణలో ఆధునిక సాంకేతికతను ఆధారంగా సమన్వయంతో పటిష్టమైన బందోబస్థు ఏర్పాటు చేశారు. మేరీమాత టెంపుల్ పరిసర ప్రాంతాల్లో జిల్లా యంత్రాంగం, ఐసిడిఎస్,రెవిన్యూ,ఫోరం ఫర్ చైల్డ్ టీం వారు పలు బృందాలుగా ఏర్పడి తిరునాళ్ళకు వచ్చిన చిన్న పిల్లలకు వారి వివరాలను పొందుపర్చే చైల్డ్ ట్రాకింగ్ టాగ్‌లను వేశారు. కార్యక్రమంలో మాచవరం సిఐ రమణ,ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ అరవ రమేష్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వీరమ్మతల్లి సేవలో దేవభక్తుని చక్రవర్తి

**కంకిపాడు ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** శ్రీ పారుపూడి కనకచింతయ్య వీరమ్మతల్లి అమ్మవారిని దర్శించుకొని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చక్రవర్తి తెలిపారు.ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.వీరమ్మతల్లి తిరుణాళ్ళలో చివరి మంగళవారం సందర్భంగా చరిత్రలో ఎన్నడూ లేని



విధంగా భక్తులు పోటెత్తారు. దర్శనార్థమై ఆలయం నుంచి ప్రధాన రహదారుల వరకు ఎక్కడ చూసిన జనసంద్రమే.వేలాది మంది భక్తుకుటుంబాలు భక్తిశ్రద్ధలతో మొక్కుబడులు చెల్లింగచుకున్నారు. కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ అప్రమత్తత కలిగి అధిక పోలీసు సిబ్బందితో విస్తృతస్థాయి బందోబస్తు ఏర్పాటు చేసారు.గన్నవరం డిఎస్పీ చలసాని శ్రీనివాస్ స్వయంగా క్యూలైన్లలో ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బందిని సమర్థవంతంగా సమన్వయం చేసారు.

## రైజ్‌తో మహిళల ఆర్థిక సాధికారతకు పునాది

**విజయవాడ, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త) :** గ్రామీణ పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపక కేంద్రం (రైజ్) ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు విశేషంగా తోడ్పాటు లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు రైజ్ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కేంద్రం కీలకంగా నిలుస్తుందని తెలిపారు. మహిళలు రైజ్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ సదుపాయాలను పూర్తిగా వినియోగించుకుని స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలు ఉత్పత్తి దశ నుంచి మార్కెటింగ్ దశ వరకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని రకాల





గుంటుపల్లిలోని రైజ్ కేంద్రాన్ని కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. మహిళలకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి అవకాశాలు, మార్కెటింగ్ సహకారం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న'ఒక కుటుంబం - ఒక పారిశ్రామిక వేత్త సాధనలో రైజ్ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. రైజ్ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ చేపడుతూ, నాణ్యమైన శిక్షణ అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లాను ఆర్గానిక్ హబ్‌గా తీర్చిదిద్దుదాం

### జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ

**నందిగామ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయాన్ని ఒక సాగు విధానంగా మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మంగళవారం చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో పర్యటించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ సాగుచేస్తున్న పంటలను పరిశీలించారు. జామ, కొబ్బరి, టమోటా, వివిధ కూరగాయల సాగు పద్ధతులను పరిశీలించారు. సేంద్రియ ఎరువులు, జీవ ఉత్ప్రేరకాలు,



జీవామృతం, కషాయాలు/ద్రావణాలను పరిశీలించి వాటి వివరాలను రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై అపోహలను తొలగించుకొని ఆరోగ్యకర ఉత్పత్తులతో మొత్తం సమాజానికే మేలు కలిగించే సాగు విధానాలను రైతులు అనుసరించాలన్నారు. రాయన పురుగు మందులు, ఎరువులు నెమ్మదినెమ్మదిగా మనిషి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని సాగులో సేంద్రీయ ఎరువులు, జీవ ఉత్ప్రేరకాలు, కషాయాలు/ ద్రావణాలు తదితరాల వినియోగం వల్ల ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు చేతికందుతాయన్నారు. యూరియాను విచ్చలవిడిగా వాడొద్దని, రసాయన ఎరువులు, పురుగుమందులను ఇష్టానుసారం వాడటం వల్ల నేరం సారం తగ్గడమే కాకుండా, మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రకృతి వ్యవసాయం అత్యంత అవసరమని, జిల్లాను ఆర్గానిక్ హబ్‌గా తీర్చిదిద్దడానికి ఎఫ్‌పీవోల సహకారం ఎంతో కీలకమని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

**జిల్లాను నెం.1లో నిలుపుదాం:**

ప్రకృతి సాగు అమల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పటికే దేశంలో అగ్రస్థానంలో ఉందని, జిల్లాను కూడా నెం.1గా నిలిపేందుకు సమష్టి కృషి అవసరమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు పొందేలా చేయడం ద్వారా రైతుల సంక్షేమం, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సహజ సాగుకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, సాంకేతిక సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. జీరో బడ్జెట్ నేచరల్ ఫార్మింగ్ విధానాల అమలుతో నేల స్వచ్ఛత పెరుగుతుందని ఆపై పంటలు ఆరోగ్యంగా, నాణ్యంగా పండుతాయని వివరించారు. దీనివల్ల సాగు ఖర్చులు తగ్గి, రైతులకు లాభాలు పెరగడమే కాకుండా, వినియోగదారులకు రసాయన రహితమైన, పోషక విలువలతో కూడిన ఆహారం అందుతుందని వివరించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను సరైన మార్కెటింగ్ పరంగా కూడా సర్టిఫికేషన్‌తో చేయూతనందిస్తోందన్నారు. ప్రతి రైతు ప్రకృతి సాగు వైపు అడుగులు వేయాలని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఈ ఉద్యమాన్ని విస్తృతంగా అమలు చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వ్యవసాయం శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, స్వయం సహాయక సంఘాలు సమన్వయంతో పనిచేసి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశం సందర్భంగా రైతులు వివిధ ఎత్తిపోత పథకాలకు సంబంధించిన అడ్డంకులతో పాటు అడవి ఆవుల సమస్యను కలెక్టర్ లక్ష్మీశ దృష్టికి తీసుకొచ్చారు. నందిగామ మండలం, పెద్దవరం వద్ద పామాయిల్, కాగితపు గుజ్జు పరిశ్రమలను ఏర్పాటయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, చందర్లపాడు తహసీల్దార్ వి.రామకోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ అమరేశ్వర స్వామి వారికి వెండి చెంబులు బహుకరణ

**అమరావతి ఫిబ్రవరి 10(ప్రభాతవార్త ) :** పంచరామ క్షేత్రాలలో ప్రథమమైన అమరావతి శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి వారికి కొల్లివర లక్ష్మీనరసింహారావు లీలా కుమారి విజయలక్ష్మి డైమండ్స్ హైదరాబాద్ వారు1,29,600 రూపాయల విలువ గల వెండి చెంబులు 5 బహుకరించారు. స్వామివారి అభిషేకానికి ఈ చెంబులు ఉపయోగించాలని ఈవో రేఖ కు వివరించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు చేగు రాము, గౌరవ అధ్యక్షుడు పారేపల్లి రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు పులిపాటి పవన్ కుమార్, ఉపాధ్యక్షుడుపెండ్యాల శ్రీనివాసరావు సహోదయ ఫౌండేషన్ పటేల్ శీను, పాల్గొన్నారు.



## సురక్షిత బ్యాంకింగ్‌పై అవగాహన పెంపొందించు కోవాలి

**విజయవాడ తూర్పు, ఫిబ్రవరి 10(ప్రభాతవార్త ) :** సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలకపాత్ర పోషిస్తుందని,ప్రతిఒక్కరూ తప్పనిసరిగా సురక్షిత బ్యాంకింగు విధానాలు, డిజిటల్ లావాదేవీలు, పొదుపు అలవాట్లపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల (ఫిబ్రవరి 9 నుండి 13 వరకు)కు సంబంధించిన పోస్టర్లను వివిధ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ కలెక్టరేట్






శ్రీ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజల్లో ఆర్థిక అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందేందుకు కూడా అవగాహన అవసరమన్నారు. ఈ నేపథ్యంలో వారోత్సవాల్లో భాగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తన, బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు, డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం కె.ప్రియాంక, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం మధు, ఎస్‌బీఐ కోఆర్డినేటర్ జగదీష్, కెనరా బ్యాంక్ కోఆర్డినేటర్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల అధ్వాన్న పరిస్థితి పై వినతిపత్రం అందజేత

**తిరువూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** తిరువూరు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అధ్వాన్న పరిస్థితిపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకున్న గంపలగూడెం మండలం ఆర్లపాడు గ్రామ ప్రజలు తిరువూరులోని తమ గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, నిత్యజీవితంలో తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నామని వివరించారు. ఆర్లపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ గొల్లమందల వెంకటేశ్వర్లు భావోద్వేగంతో ఎమ్మెల్యే కాళ్లపై పడి తమ గ్రామ రోడ్ల దుస్థితిని వివరిస్తూ, వర్షాకాలంలో మోకాళ్ల లోతు నీళ్లు నిలిచి ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. గత 22 సంవత్సరాలుగా రోడ్ల సమస్య పరిష్కారం కాలేదని, ఎన్నిసార్లు అధికారులను ఆశ్రయించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లెపోగు రమేష్ కూడా ఇదే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

## తిరుపతి లడ్డూపై విష ప్రచారం చేసింది చంద్రబాబు నాయుడు కాదా

### నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు

**నందిగామ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి లడ్డుపై విష ప్రచారం చేసి పాపం మూట కట్టుకుంటున్నారని నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు ఆరోపించారు. స్థానిక వైఎస్ఆర్సీపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.





ఈ సమావేశం నందు మాజీ ఎమ్మెల్యే మాజీ డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు మాట్లాడుతూ తిరుపతిలడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరగలేదని అందులో జంతువుల కొవ్వు కలవలేదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సీబీఐ సీట్ స్పష్టంగా నివేదిక ఇచ్చిందన్నారు. కాని చంద్రబాబు ప్రభుత్వం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పవిత్రమైన లడ్డు ప్రసాదంపై కావాలని దుర్మార్గమైన ప్రచారాలు చేస్తూ కోట్లాదిమంది భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. తిరుపతి లడ్డూ పవిత్రతను జంతువుల కొవ్వు దగ్గర నుంచి చివరకూ బాత్రూం క్లీనర్స్ వరకు తీసుకోవచ్చిన ఘనతచంద్రబాబుకే దక్కుతుందన్నారు. కళ్లకు అద్దుకొని తినే ప్రసాదాన్ని వినటానికే అసహ్యం కలిగేలా జుగుప్సాకారంగా దిగజార్చి మాట్లాడుతున్నారు. నెయ్యిలో జంతువుల కొవ్వు, పందికొవ్వు లేవని సీట్ నివేదిక ఇస్తే చంద్రబాబు, పవన్ కల్యాణ్ కొత్త పల్లవి అందుకొని రసాయనాలు కలిసాయని కొత్త రాగంతీస్తున్నారు. అసలు వారు ఏం మట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు అని ఆయన తెలియజేశారు. 2024జూన్, జులై నెలల్లో టీటీడీకి వచ్చిన ట్యాంకర్లలో పాసయ్యాయి. తరువాత జులై 2న వచ్చిన రెండు ట్యాంకర్లు, జులై 12నవ వచ్చిన రెండు ట్యాంకర్లలో నెయ్యి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేదని వెనక్కి పంపించారు. తిరస్కరించిన ట్యాంకర్‌లనే మళ్లీ తిరిగి టీటీడీ అదే నెయ్యిని ఎలా ఉపయోగించిందని ప్రశ్నిస్తున్నాం బోలె బాబా డైయిరీ కి 2018లోనే టీటీడీకి నెయ్యి సరఫరా నిమిత్తం చంద్రబాబు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. చివరకు లడ్డు తయారీలో బాత్రూం క్లీనర్స్, లాప్సా వంటి రసాయనాలు ఉపయోగించారని చంద్రబాబు నిన్న ఆరోపించారు. అసలు లాప్సాను నీటిలో గానీ, నెయ్యిలో గానీ కలిపితే భరించలేని దుర్వాసన వస్తుంది. అటువంటి లాప్సాను కలిపి ఎలా లడ్డూ తయారుచేస్తారని అడుగుతున్నాం. చంద్రబాబు ఏ స్థాయికి అయినా దిగజారి మాట్లాడుతారు. ఆయన ఏది మాట్లాడిన డప్పు కొట్టే వ్యవస్థలు ఆయన చేతిలో ఉన్నాయి. చంద్రబాబు తన రాజకీయం కోసం ఎంత నీచానికి అయినా దిగజారుతారని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు ఇకనైనా చంద్రబాబు ప్రభుత్వం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ముందు తమ తప్పును ఒప్పుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరిముల్లా బండి మల్లికార్జునరావు ముత్తారెడ్డి వేమా సురేష్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఓబీసీలకు న్యాయం మోడీతోనే సాధ్యం





**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం తెలంగాణ బీసీ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ అధ్యక్షతన ఏపీ భవన్ వేదికగా అంబేద్కర్ విగ్రహం దగ్గర పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ర్యాలీ అనంతరం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథి బిజెపి రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఓబిసి డిమాండ్ సాధనకు దేశవ్యాప్తంగా ఉద్యమించాలని ప్రతి ఒక్క ఓబీసీ సోదరుడు తన ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం జాతి కోసం ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వం నేడు ఓబీసీల మీద దృష్టి సారించిందని ప్రధాని నరేంద్ర మోడీ ఓ బీసీల పక్షపాతని మోడీతోనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని నేడు ఉద్యమం పతాక స్థాయికి చేరిందని ఈ దశలో ఉద్యమాన్ని ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు.


## లూర్దుమాత దర్శనానికి రెండోరోజు పోటెత్తిన భక్తులు

### జనసంద్రంగా మారిన కొండమార్గాలు

**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త :** మరియమ్మ ఇట్లనేను ! ... ఇదిగో నేను ప్రభు నీదాసిరాలను !! నీ మాట చొప్పున నాకు జరుగును గాక !? సహవారస పీఠాధిపతులు పిల్లి అంతోనిదాస్ మరియ ఇట్లనేను.. ! ఇదిగో ప్రభువు నీ దాసిరాలను



!! నీ మాట చొప్పున నాకు జరుగునుగా!.. ఆమెన్.. మరియతల్లిని ఆరాధిస్తూ... కొండ శిఖరాన ఏసుక్రీస్తును ప్రార్థిస్తూ స్వస్థత పొందేందుకు భక్తులు



పుణ్యక్షేత్రానికి లక్షలాదిగా తరలివస్తున్నారు. కొండ మార్గాలన్ని జనసంద్రంగా మారాయి. కొండ మధ్యలో సహజసిద్ధంగా ఏర్పడిన గుహవద్ద భక్తులు బారులుతీరి ఆ అమ్మను దర్శించుకున్నారు. తమ కోర్కెలు నెరవేరాలని భక్తులు గుణదలమాతను వేడుకొన్నారు. ప్రభువు దాసిరాలైన మరియతల్లి ప్రియ భక్తులమైన మనమందరం ఆమెను గౌరవిస్తూ, తన కుమారుడైన యేసుప్రభువును అనుసరించాలని నెల్లూరు కతోలిక పీఠం సహవారస పీఠాధిపతి (బిషప్) ప్రధాన యాజకులు పిల్లి అంతోనిదాస్ పిలుపునిచ్చారు. గుణదల (లూర్దు) మాత 102వ మహోత్సవాలలో భాగంగా రెండోరోజు మంగళవారం ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన భక్తజనులకు దివ్య సందేశమిస్తూ మానవాళికి మరియమాత ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు మాట్లాడుతూ గుణదల లూర్దుమాత పట్ల సంపూర్ణ విశ్వాసం ఉండబట్టే గత శతాబ్దకాలంపైగా భక్తులు పుణ్యక్షేత్రానికి తరలి వస్తున్నారని వివరించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి పూజాపీఠంపై నెల్లూరు సహవారస పీఠాధిపతులు పిల్లి అంతోనిదాస్, విజయవాడ పీఠాధిపతులు తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ రెవ. ఫాదర్ మేశపాం గాబ్రియేలు, పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ. ఫాదర్ యేలేటి విలియం జయరాజు స్వామి, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ రెవ. ఫాదర్ తోట సునీల్ రాజు 110 మందికి పైగా గురువులు ఖిసమిష్టి దివ్యపూజాబలి" సమర్పించారు. పూజానంతరం కతోలిక భక్తులకు పీఠాధిపతులు పవిత్ర దివ్యసత్ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ప్రొక్రెయిటర్ ఫాదర్ జి. కిరణ్బాబు, ఫాదర్ మెరుగుమాల చిన్నప్ప, ఫాదర్ తెలగతోటి పౌలు, ఫాదర్ పసల తోమస్, డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్రాజు, ఫాదర్ వినయ్, ఫాదర్ ఎన్. డేవిడ్ రాజు, ఫాదర్ జాన్ పీటర్, తదితర గురువులు, కన్యాస్త్రీలు, భక్తులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు.



## 2026లో ఆంధ్రప్రదేశ్ ఎనర్జీ ఎక్సలెన్స్ అవార్డ్స్


**విజయవాడ, జనవరి 10, ప్రభాతవార్త :** ప్రముఖ సోలార్ ఈపీసీ సంస్థ ఎస్ఎం రెనర్జి మంగళవారం సోలార్ క్వార్టర్ నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ ఎనర్జీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026లో రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులను గెలుచుకుంది. ఈ సందర్భంగా నగరంలోని ఎస్ఎం రెనర్జి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ స్వామి మంగళగిరి మాట్లాడుతూ స్వచ్ఛమైన సోలార్ శక్తి రంగంలో నిరంతర నవీనతతో పాటు స్థిరమైన అభివృద్ధికి తమ నిబద్ధత కొనసాగుతుందని తెలిపారు.

**ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి**

నా పేరు కిషోర్ కుమార్ నేను హైదరాబాదులో ఉంటాను ఫ్యామిలీ తాడేపల్లిగూడెంలో ఉంటుంది 6/2/2025న హైదరాబాద్ వెళ్లేందుకు విజయవాడ బస్టాండ్ కి వచ్చాను బస్సు ఎక్కే టైంలో నా ఫైల్ పోయింది అందులో ల్యాండ్ తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్స్‌ఉన్నాయి. ఏజి పి ఏ 1.10875/2009. 2.5499/2009. 3.7182/2020 4.7183/ 20200 రెట్టిఫికేషన్ డీడు 5.7009/2020 సేల్ డీడు ఉన్నాయి.అవి పోయినవి ఎవరికైనా దొరికితే మా నంబర్‌కు ఫోన్ చేసి పంపగలరు .9989315656.



పల్నాడు జిల్లా వార్త



# నరసరావుపేట అభివృద్ధికి రూ.23.60 కోట్ల నిధులు మంజూరు : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ క్రమంలో రూ.23.60 కోట్ల భారీ నిధులతో పలు కీలక పనులు చేపడుతున్నట్లు బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. మంగళవారం నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూ.23.60 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, తాగునీటి ప్రాజెక్టుల పురోగతి తదితర అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ సందర్భంగా పట్టణ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చేయడం ప్రధాన లక్ష్యంగా ఆధునిక



సదుపాయాలతో 2 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక రావిపాడురోడ్డులోని కాసు బ్రహ్మానంద రెడ్డి పార్క్ ప్రాంగణంలో రూ.10 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థం గల నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, పట్టణ నూతన బైపాస్ రోడ్డులోని రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో 8 లక్షల లీటర్ల సామర్థం గల మరో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నకరికల్లు చెరువు నుండి శాంతినగర్ ఫిల్టర్ హౌస్ వరకు 11 కిలోమీటర్లు 600 డయామీటర్లు వెడల్పు గల నూతన పైప్ లైన్ ఏర్పాటు, పట్టణంలో తాగునీటి సరఫరాకు నూతన పైప్ లైన్ ఏర్పాటు, పాత పైప్ లైన్ల మరమ్మత్తులు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ రెండు ట్యాంకుల నిర్మాణం పూర్తయితే పట్టణంలో నీటి సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. పట్టణ శివారు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు గతంలో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే ఆ శివారు కాలనీ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా రెడ్డినగర్, పోస్టల్ కాలనీ, బైపాస్ రోడ్ పరిసరాలు, వల్లపు చెరువు, సాయినగర్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల ప్రజలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయన్నారు. భవిష్యత్తులో పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి మౌలిక సదుపాయాలను విస్తరించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కేవలం రోడ్లు, భవనాలకే పరిమితం కాకుండా ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, మౌలిక వసతులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తాగునీరు ప్రతి కుటుంబానికి సులభంగా అందేలా శాశ్వత ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్‌సీ బీ. శ్రీనివాసరావు వారి సిబ్బంది, పురపాలక సంఘ కమిషనర్ రవికుమార్, డీఈ సయ్యద్. రఫీక్, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక,మట్టి తవ్వకాలను ఉపేక్షించేది లేదు: చీఫ్‌విప్ జీ.వీ



వినుకొండ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గ పరిధిలో ఇసుక,మట్టి అక్రమ రవాణా చేస్తే సహించేది లేదని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో చరవాణి ద్వారా మాట్లాడారు. అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకృతి వనరులు కాపాడటంతోపాటు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మైనింగ్,రెవిన్యూ అధికారులను అప్రమత్తం చేశారు. అక్రమ ఇసుక,మట్టి తవ్వకాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని,అక్రమ రవాణాకు పాల్పడేవారు ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## బ్రహ్మనాయుడు తన దుష్ప్రచారాన్ని మానుకోవాలి: డీసీసీబీ 'మక్కెన'


వినుకొండ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయటం మానుకోవాలని జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలోజరిగిన విలేకరుల సమావేశంలో



ఆయన మాట్లాడారు. రాజకీయ స్వార్థం కోసం బొల్లా అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్‌హామీలు అమలు చేసి ప్రజలకు మంచి పాలన అందిస్తుందటే బొల్లాకు కనపడకపోవటం శోచనీయమన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు. చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు చొరవతో దశాబ్దాల నుండి పరిష్కారం కాని ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్న బొల్లా బ్రహ్మనాయుడు నిజాలు తెలుసుకోవాలని సూచించారు. జగన్ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్లు తెచ్చి వినుకొండలో ఏర్పాటు చేయటం అన్నది పచ్చి అబద్ధమని,నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లలో మూడు గుంటూరు నుండి తీసుకురాగా,మరొకటి షిఫ్టింగ్ చేశామన్నారు. వేల్పూరులో కోల్డు స్టోరేజ్‌కి గత ఏడాది నుండి 24గంటలు కరెంటు ఇస్తుంటే కరెంటు లేదని ప్రచారం చేయటం ఏమిటని మక్కెన నిలదీశారు. పింఛన్ల పెంపు,ఉచితబస్సు,తల్లికి వందనం వంటి పథకాలతోపాటు పోలవరం,అమరావతి నిర్మాణానికి ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుపెడుతుందన్నారు. తిరుమల లడ్డు ప్రసాదం కల్తీకి పాల్పడిన వైసీపీకి వేంకటేశ్వరస్వామి ఘోరమైన శిక్ష విధించినా వైసీపీ నాయకులకు మాత్రం సిగ్గు,బుద్ధి రాలేదని ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలు కాపాడటం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తిరుమల లడ్డు కల్తీని నిగ్గుతేల్చి తిరుమల ప్రక్షాళన చేసి స్వామివారి ఔన్నత్యాన్ని కాపాడతామన్నారు. సిబిఐ,సిట్ రిపోర్టు ప్రకారం నెయ్యిలో కల్తీ జరగలేదని వైసీపీ నిరూపించగలదా అని ప్రశ్నించారు. అపనిందలు వేయాల్సిన అవసరం కూటమి ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ఘర్షణలు,గొడవలు సృష్టించి శాంతి భద్రతలకు భంగం కలుగజేసైనా రాజకీయ ఉనికి కాపాడుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. తొందరపాటు,పొరపాటు అని ముఖ్యమంత్రిని ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. సమావేశంలో నాయకులు దాసయ్య,పత్తి పూర్ణ,రోశయ్య,అంజిరెడ్డి, విశ్వనాథం,తిరుమలశెట్టి బాలయ్య,పెసలు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి: డీసీసీబీ ఛైర్మన్ 'మక్కెన'

వినుకొండ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వినుకొండశాఖ నందు జిల్లా బ్యాంక్ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధ్యక్షతన సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో సహకార సంఘాల ఛైర్‌పర్సన్స్,సీఈఓలు బ్రాంచ్‌నోడల్ అధికారి సుబ్బారావు బ్రాంచ్



మేనేజర్ ఎస్.సుబ్బారావు, సూపర్‌వైజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ వినుకొండ బ్రాంచ్ పరిధిలో సహకార సంఘాలు,బ్యాంకుల ద్వారా నేరుగా ఇచ్చిన రుణాలను సకాలంలో చెల్లించి ప్రభుత్వం వారి నుండి వచ్చే రాయితీలు పొందాలని రైతులను కోరారు. అలాగే బ్యాంకు సిబ్బంది ఖాతాదారులకు అవగాహన కల్పించి సకాలంలో వసూలు చేయాలని ఆదేశించారు. సొసైటీ ఛైర్పర్సన్లు గడిపూడి విశ్వనాథం,విడపాలపాటి హనుమయ్య,బచ్చు ఆంజనేయరెడ్డి,పెసల వెంకటనారాయణ,తిరుమలశెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతలచెరువులో జిల్లా వ్యవసాయాధికారి పర్యటన

నూజెండ్ల,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: మండలంలో చింతలచెరువు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు మంగళవారం పర్యటించారు. ఏపీఎఫ్ఆర్ రైతు నమోదు, ఏపీఏఐఎంఎస్ ఫార్మర్ యాప్ డౌన్‌లోడ్,రబీ ఈ పంట నమోదు ప్రక్రియ



తదితర వ్యవసాయ సంక్షేమ పథకాలు, అనుబంధరంగాల అంశాలపై వ్యవసాయాధికారులు,సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. నేరుగా రైతులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలను సవివరంగా వివరించారు. అనంతరం గ్రామ పరిధిలోని మిరప పొలాలను సందర్శించి తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు తెలియజేశారు.

## ఉద్యోగాలు సాధించిన 'తిరుమల' విద్యార్థులు

రొంపిచర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :: స్థానిక తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కోడెతంత్ర కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 13 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి. నారాయణ తెలిపారు. ఈ



ప్రాంగణ ఎంపికలలో వివిధ బ్రాంచీల నుంచి 220 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వీరిలో 77మంది టెక్నికల్ ఇంటర్వ్యూకి ఎంపికవ్వగా హెచ్ఆర్స్ ఇంటర్వ్యూ లో 13 మంది ఎంపికయ్యారని తెలిపారు. వీరికి వార్షిక వేతనం కింద నాలుగు లక్షలు ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ఎంపిక కావటం గర్వంగా ఉందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మెన్ బొల్లా బ్రహ్మనాయుడు, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం సాంబశివరావు, అధ్యాపకులు అభినందించారు.

# త్రికోటేశ్వర దర్శనానికి ఆన్‌లైన్ తొలి టికెట్‌ను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ::ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఆలయ అభివృద్దే ధ్యేయంగా తాను నిరంతరం పనిచేస్తున్నట్లు బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం తెలిపారు.



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న తిరుణాళ్ల మహోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వీఐపీ, వివిఐపి పాసులను రద్దు చేసింది. ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి, ఎమ్మెల్యే అరవిందబాబు దంపతులు, కుటుంబ సభ్యులు ఆన్లైన్ ద్వారా ఒక్కొక్కరు రూ. 300 చెల్లించి దర్శన టికెట్లు కొనుగోలు చేశారు. మొత్తం 30 మంది కుటుంబ సభ్యులు సాధారణ భక్తుల మాదిరిగానే టికెట్లు తీసుకోవడం ద్వారా సమానత్వానికి ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దర్శన ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. భక్తులు ముందుగానే ఆన్లైన్‌లో దర్శన టికెట్లు నమోదు చేసుకుని ఆలయానికి రావాలని ఎమ్మెల్యే అరవిందబాబు సూచించారు. దీంతో రద్దీ తగ్గి, స్వామివారి దర్శనం సులభంగా, సౌకర్యవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీ ఉదయం నుండి 15వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా త్రికోటేశ్వర స్వామి వారి దర్శన టికెట్లు కొనుగోలు చేసేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆన్లైన్లో అవకాశం కల్పించిందని భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శానిటేషన్ డ్రైవ్ ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద బాబు పట్టణంలోని కోటప్పకొండ రహదారిలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మెగా శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఏ సందర్భంగా స్థానిక చిత్రాలయ థియేటర్ నుండి యలమంద బైపాస్ రోడ్డు వరకు శుభ్రం చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరగనున్న కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి వార్షిక తిరుణాళ్లకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ వైద్యులు శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొని చీపుర్లు పట్టుకుని రోడ్లను శుభ్రం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పలువులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం: నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ కృష్ణారావు

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ::పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు పరచాలని ఎస్.పి బి. కృష్ణారావు పోలీసు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా పోలీసుకార్యాలయంలో మంగళవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన వివిధ నేరాలపై సమగ్రంగా సమీక్ష జరిపి, దర్యాప్తు, నేర నియంత్రణ చర్యలపై సిబ్బందికి ఎస్.పి పలు సూచనలు చేశారు. మాదక ద్రవ్య నేరాలు, మహిళలపై నేరాలు, శారీరక దాడులకు సంబంధించిన కేసుల్లో పెండింగులో



ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. తప్పిపోయిన వారి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి, కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హత్యలు, అత్యాచారాలు, ఆస్తి సంబంధిత నేరాల కేసుల్లో దర్యాప్తును ప్రాధాన్యంగా తీసుకొని, నిర్దేశిత గడువు లోగా విచారణ పూర్తి చేసి, ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేయాలని ఆదేశించారు. కొత్త నేర చట్టాల ప్రకారం నమోదు చేసిన కేసుల్లో 60 రోజులు, 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని మోసం, అధికార దుర్వినియోగ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కేసుల్లో పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులపై పిట్ ఎన్.డిపిఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని నిందితులపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. పల్నాడు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రౌడీలు, అనుమానితులు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. కోర్టులలో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత పోలీస్ అధికారులు పర్యవేక్షి ంచుకోవాలని సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా న్యాయమూర్తి ఎదుట సాక్ష్యంచెప్పే విధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. జిల్లాలో నేర నియంత్రణకు అప్రమత్తంగా ఉంటూ పోలీసుల పట్ల ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. అదనపు ఎస్.పి లు జెవి సంతోష్,వి.సత్తి రాజు, డి.ఎస్.పి లు, సిఐ లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## మునిసిపల్ పాఠశాల విద్యార్థికి కలెక్టర్ అభినందన

నరసరావుపేట,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :: నరసరావుపేట మున్సిపల్ బాయ్స్ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి షేక్ జమీర్ బాషా జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించి జిల్లాకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన "పరీక్షలపై చర్చ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కో విద్యార్థిని మాత్రమే ఎంపిక చేయగా,



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మున్సిపల్ బాయ్స్ హై స్కూల్‌కు చెందిన షేక్ జమీర్ బాషా ఎన్నిక కావడం విశేషం. ప్రధానమంత్రితో నేరుగా ఇంట్రాక్షన్ జరిపి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ అరుదైన అవకాశం దక్కడం విద్యార్థి కృషికి నిదర్శనంగా నిలిచింది. కమిషనర్ ఆఫ్ ఎడ్యుకేషన్ విజయరామరాజు , పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, షేక్ జమీర్ బాషాను ప్రత్యేకంగా పిలిపించి అభినందనలు తెలియజేశారు. అలాగే పల్నాడు జిల్లా డీఈవో రామారావు, నరసరావుపేట మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి. రవికాంత్ , ఉపాధ్యాయ బృందం మొత్తం విద్యార్థిని శుభాకాంక్షలతో అభినందించారు. ఈ విజయంలో తనను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సహకారమే ప్రధాన కారణమని షేక్ జమీర్ బాషా వినయంగా తెలిపారు.

## 12న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : : స్థానిక వినుకొండ రోడ్డులో వెంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ 28 వ వార్షికోత్సవాన్ని ఈనెల 12న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పడుచూరి ఉదయ్ కిషోర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత స్నపన, సహస్ర తమలార్చన వంటి పూజలు జరుగుతాయని తెలిపారు. అనంతరం శ్రీనివాసకాలనీలో స్వామివారి నగరోత్సవం జరుగుతుందన్నారు. అదే రోజు రాత్రి ఆలయ ఆవరణలో కోలాటం, భజనలు నిర్వహిస్తామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



## ఏ.ఎం.రెడ్డి కళాశాలలో పీసీఓడీపై అవగాహన సదస్సు

నరసరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : పెట్లూరివారిపాలెం గ్రామంలోని ఏ.ఎం.రెడ్డి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రాంగణంలో మంగళవారం ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో పిసిఓడి (పాలిసిస్టిక్ ఓవరీయన్ డిసీజ్) అంశంపై ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ ప్రసూతి మరియు స్త్రీరోగ నిపుణులు డాక్టర్ వసంత దాసరి హాజరై మాట్లాడుతూ, సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం, ఒత్తిడిని తగ్గించుకోవడం మరియు వైద్యుల సూచనల ప్రకారం చికిత్స తీసుకోవడం ద్వారా పీసీఓడిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి,కళాశాల యాజమాన్యం, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ప్రతినిధులకు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. భార్గవ్ భూషణరావు, డాక్టర్ మల్లికార్జున్, కళాశాలల అకాడమిక్ డీన్ డాక్టర్ ఏ. పావని, అధ్యాపకులు డాక్టర్ లక్ష్మీ ్మ సురేఖ, దీప్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరునాళ్లలో ట్రాఫిక్ నిర్వహణపై సమీక్ష సమావేశం

## 15న ఉదయం 11 గంటలకు ప్రభలు కొండకు చేరుకోవాలి: కలెక్టర్

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ::మహా శివరాత్రి కోటప్పకొండ తిరుణాళ్ల సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము న 1.00 గంటల నుంచే దైవ దర్శనం సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆలయ అధికారులను ఆదేశించారు. లక్షలాదిగా భక్తులు హాజరుకాను న్న నేపథ్యంలో ప్రభలు ఉదయం 11గం.ల లోపే ప్రభల ప్రాంగణానికి చేరుకునేలా చూడాలని పోలీసులకు సూచించారు. కొండపైకి 120 బస్సులు నడపాలని, షిఫ్టుల వారీగా సిబ్బందిని నియమించాలని నరసరావుపేట, చిలకలూరిపేట వైపు నుంచి వచ్చే బస్సులకు ఆయా దారుల్లోనే వేర్వేరు బస్టాండ్ ల ఏర్పాటు చేయాలన్నారు. డ్రోన్లు,




సీసీటీవీలతో కొండ ప్రాంగణం నిత్య పర్యవేక్షణ ఉండాలని కొండపై నిర్మించిన మొబైల్ టవర్ ట్రయల్ రన్ చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎస్.పి బి. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండలో జరుగుతున్న ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ప్రభలు తరలింపుకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్లను తీర్చిదిద్దాలని, విద్యుత్ వైర్లు తగలకుండా చర్యలు తీసుకోవాన్నారు. పారిశుధ్య నిర్వహణ మంచినీటి సరఫరా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తీసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లో భక్తులకు మంచినీళ్ల ప్యాకెట్లు అందజేయాలని కోరారు. కొండ క్రింద నుండి కొండపై వరకు భక్తుల తరలింపుకు ఘాట్ రోడ్డుకు అనువైన అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. తిరునాళ్ల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్... మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండలో జరుగుతున్న ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ప్రభలు తరలింపుకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్లను తీర్చిదిద్దాలని, విద్యుత్ వైర్లు తగలకుండా చర్యలు తీసుకోవాన్నారు. పారిశుధ్య నిర్వహణ మంచినీటి సరఫరా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తీసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లో భక్తులకు మంచినీళ్ల ప్యాకెట్లు అందజేయాలని కోరారు. కొండ క్రింద నుండి కొండపై వరకు భక్తుల తరలింపుకు ఘాట్ రోడ్డుకు అనువైన అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.

## హోంగార్డు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం : జిల్లా అదనపు ఎస్పీ జెవి.సంతోష్

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కు చెంది. ఖాసీం అలీ అను హోంగార్డు డిప్యుటేషన్ మీద ఇంటెలిజెన్స్,నరసరావు పేట నందు విధులు నిర్వహిస్తూ ప్రమాద వశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జె. వి.సంతోష్ చేతుల మీదుగా గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద 10,35,000/ రూపాయల చెక్కును ఖాసిం అలీ భార్య షర్మిల కి అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తో పాటు సెక్షన్ సూపరింటెండెంట్ .ఎండీ. షఫీ ఉల్లా పాల్గొన్నారు.




## 'ఈశ్వర్' లో సుభాస్ చంద్రబోస్ పోరాటగాథపై ఉపన్యాసం

రొంపిచర్ల,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: రోటరీ క్లబ్ నరసరావుపేట,ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా స్వాతంత్ర్య సమరయోధుడు సుభాస్ చంద్రబోస్ గారి పోరాట గాథ గురించి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ శ్రీ షేక్. కరీం మోహిద్దీన్



తెలియచేశారు. ముఖ్య ఉపన్యాసకులుగా మాజీ రోటరీ క్లబ్ అద్యక్షులు టి. వ్నేకట రమణ హాజరై నేతాజీ సుభాస్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తి, తెగువ ప్రతి ఒక్క విద్యార్థికి అనుసరయమని పేర్కొన్నారు. రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ శ్రీ షేక్. కరీం మోహిద్దీన్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సుభాస్ చంద్రబోస్ గారి చాతుర్యం మరియు బ్రిటీషు పాలకులతో యుద్ధ సమయంలో ఆయన చూపిన ధైర్యం అసమానమని కొనియాడారు."మీ రక్తాన్ని ధారపోయండి.. మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అనే నినాదంతో ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమ సమరంలో యువతను మేల్కొలిపిన మహనీయుడు అని చిలకలూరిపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ ఉప్పులూరి ప్రసాద్, జి.సాంబశివరావు గారు తెలియజేసారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ షేక్. మీరావలి, మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్. మస్తాన్ షరీఫ్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా , బి. మునీంధర్ రెడ్డి సెక్రటరీ రోటరీ క్లబ్ నరసరావుపేట, రోటేరియన్ ప్రభాకర రావు, యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్. గంగాధరరావు, డిప్లొమా చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల జోలికి రావద్దు: తహసీల్దార్ వేణుగోపాలరావు



నరసరావుపేట , ఫిబ్రవరి10 ప్రభాతవార్త : మండలంలోని ప్రభుత్వ భూముల జోలికి ఎవరు వచ్చినా ఊరుకునేది లేదని తాసిల్దార్ వేణుగోపాలరావు హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను విక్రయించేందుకు యత్నిస్తున్నారని, ఇందుకు సంబంధించి పలు ఫిర్యాదులు తమకు వస్తున్నాయన్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వేణుగోపాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి క్రయ, విక్రయాలపై కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరిం చారు. ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లు 21/ఎ ఎ 1డి 1బి 5.2, 33,502, 266/1222, 2.17.09 2, 266/1281, 64, 54, 266/125 2, 28.74 2. 268/1892 1 212.57 2, 268/1835 3, 5.20 20 288/152, 215.48, 268/155, 16 1, 42.74 2 (2.219.95) 5 3 219.95 సెంట్లు సర్కారు పోరంబోకు, వాగు పోరంబోకుగా ఉన్నట్లు వెల్లడించారు. ఆ భూములకు సంబంధించి లావాదేవీలు జరిపితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తాహసిల్దార్ వేణుగోపాలరావు స్పష్టం చేశారు

## బాధ్యతాయుత జర్నలిజం ప్రజాస్వామ్యానికి బలం: కలెక్టర్

నరసరావుపేట,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ::ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం, ప్రభుత్వం, ప్రజలకు మధ్య అనుసంధానంగా మీడియా కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన జర్నలిజం ద్వారా సమాజంలో అవగాహన పెంపొందడంతోపాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వరకు వేగంగా చేరుతున్నాయని తెలిపారు. జర్నలిస్టుల



సంక్షేమం, భద్రత, వృత్తిపరమైన గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. మంగళవారం పల్నాడు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో కమిటీ అజెండా అంశాలు, మీడియా అక్రిడేషన్ రూల్స్-2025కు సంబంధించిన ముఖ్యాంశాలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి దీప్తి కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తిగా పనిచేస్తుందని, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెంచడంలో మీడియా పాత్ర అమూల్యమని అన్నారు. తప్పుడు సమాచారానికి తావు లేకుండా వాస్తవాధారిత వార్తలతో సమాజానికి దోహదపడాలని జర్నలిస్టులకు సూచించారు. అక్రిడేషన్ ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం, పారదర్శకంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి, సహాయ కమిషనర్,డిపీఆర్వో ఓం ప్రకాష్ రెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారులు, జిల్లా మీడియా ఎక్రిడేషన్ కమిటీ సభ్యులు నంద్యాల జగన్ మోహన్ రెడ్డి ( వార్త), ఐ న్యూస్ నాగరాజు, దండ గోపి, లక్ష్మయ్య, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొన్న జనసేన నాయకులు

నరసరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ::నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో కోటప్పకొండలోని వినాయకుని గుడి పక్కన ఉన్న చెరువు కట్ట దగ్గర మంగళవారం నిర్వహించిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆ ప్రాంతంలోని రోడ్లను ఊడ్చి, చెత్త, గడ్డిని తీసివేసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబుతో పాటు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనందబాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బెల్లంకొండ అనిల్, నరసరావుపేట మండల అధ్యక్షులు. కిష్టంశెట్టి గోవిందరావు, పల్నాడు జిల్లా హాస్పిటల్ అభివృద్ధి సభ్యులు మిరియాల వెంకటసుబ్బమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి గుప్తా శ్రీకాంత్, జనసేన యూత్ ఉల్లి చంటి, బీమా సాంబయ్య, నాగేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

